తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం

12 అక్టోబర్ 2026



Follow :






## మియాపూర్ సర్కిల్‌లో విచ్చలవిడిగా..

# అక్రమ నిర్మాణాలు!

**అసిస్టెంట్ సహకారంతో పశువుల పర్వానికి తెరలేపిన చైన్‌మెన్..!?**

**అనధికార అంతస్తులకు రూ.2 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వసూళ్ల ఆరోపణలు**

**ఉన్నతస్థాయి విచారణ చేపడితే కోట్ల రూపాయల అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం**





శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని మియాపూర్ సర్కిల్ పట్టణ విభాగం ఉన్నత అధికారుల ఉదాసీనం... క్రింది స్థాయి సిబ్బంది అన్ని తామై అందిస్తున్న సహకారం... ప్రదర్శిస్తున్న చేతివాటం... మియాపూర్ సర్కిల్ పరిధిలో ప్రస్తుత వ్యవహారం అక్రమ నిర్మాణాలతో కూడిన తేనె తుట్టెలకు ఊతమిస్తున్నాయి. అంతా సవ్యంగానే ఉన్నట్టు కనిపిస్తుంటుంది కానీ అందులోనే కొంత గోప్యంగా జరగాల్సిన తతంగం జరిగిపోతూ లక్షలాదిరూపాయల డబ్బు చేతులు మారుతుండడంతో దాన్ని వరంగా భావిస్తున్న అక్రమార్కులు మరోవైపు ఎలాంటి పద్ధతిపాడు లేకుండా బహులంతస్తుల భవనాలను ఇప్పటి ముప్పడిగా నిర్మిస్తుండడం సర్వసాధారణంగా జరిగిపోతూనే ఉంటుంది. బాహ్య ప్రపంచానికి ఏ మాత్రం అర్థం కాని ఓ వ్యవస్థీకృత అక్రమ వ్యవస్థ ప్రత్యేకమైన కోడ్ విధానంలో మహా యజ్ఞం లా ముందుకు సాగుతూనే ఉంటుంది. ఇందులో విచిత్రం... భాహ్య సమాజానికి అర్థం కాని దేవ రహస్యం ఏమిటంటే ఓవైపు అధికారి... మరోవైపు అర్జీదారు ఇద్దరూ కంటికి కనిపించని పరోక్ష పాత్రధారులే!

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి)**

పూర్తి వార్త మెయిన్‌పేజీలో..

## ప్లాస్టిక్‌కు దూరంగా.. స్టీల్ ప్లేట్ల పంపిణీ

**అండాలి జ్ఞాపకార్థం ప్రతినిధులకు కిట్ల అందజేత**




**హైదరాబాద్, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభల ప్రతినిధులకు స్వర్గీయ మహమ్మద్ అండాలి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు స్టీల్ ప్లేట్ల కిట్లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఆరోగ్య పరిరక్షణతోపాటు పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అండాలి చిన్న కుమార్తె, జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ తెలిపారు. సామాజిక స్పృహ, శాస్త్రీయ ఆలోచనా విధానం వ్యాప్తికి కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక మహాసభల సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాలు, సామాజిక కార్యక్రమాల్లో అండాలి చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు.

## కుషాయిగూడలో ఘనంగా దేవి నవరాత్రులు

**శ్రీ మహాలక్ష్మి అలంకారంలో పద్మావతి అమ్మవారి దర్శనం**

**కీసర, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పద్మావతి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని తొలిరోజు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కలకోట వెంకటరమణాచార్యులు,







ఆరుట్ల నారాయణాచార్యులు, వేణుగోపాలాచార్యులు, బిట్కూరి లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో ముందుగా సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం కలశస్థాపన చేసి, పద్మావతి అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అలంకారంలో ముస్తాబు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మఠం వీరేషం, ఆలయ ఫౌండర్ కుటుంబ సభ్యులు ఉప్పల విజయభాస్కర్‌రెడ్డి, పల్లె శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు కొమీరెల్లి సుధాకర్‌రెడ్డి, వట్టికూటి లక్ష్మీనారాయణ, సప్పిడు వెంకటరెడ్డి, కాశం వెంకటహరి, మురళి పంతులు, ఉపేందర్, రఘు, వెంకటరమణారావు, శంషాబాద్ శివారెడ్డి, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, మామిడాల సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 276 డివిజన్ పరిధిలో పలు బస్తీలలో బతుకమ్మ వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11( జనం సాక్షి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 276 డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో శనివారం నిర్వహించినదసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజుఎంగిలి పువ్వు బతుకమ్మ మహిళల పండుగ ను ఎంతో వైభవంగా నిర్వహించారు. వేడుకలు ముఖ్యంగా 276 డివిజన్ ప్రగతి నగర్, సాయి కృష్ణ కాలనీ, ఎన్నారై కాలనీ ,చత్రపతి శివాజీ పార్కులో, సాయి నగర్ , రాజీవ్ గృహకల్ప లలో నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమం వేడుకలలో బి ఆర్ఎస్ పార్టీ 31 వ డివిజన్ అధ్యక్షులు తోట బిక్షపతి కృష్ణ శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ రమేష్ మహిళ నాయకురాలు నర్మదా తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

## దసరా సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలు, విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

### ఎస్ఐ శైలజ



**కోట్‌పల్లి, అక్టోబర్ 11 (జనసాక్షి):** దసరా సెలవుల నేపథ్యంలో ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోట్‌పల్లి ఎస్ఐ శైలజ సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రయాణాల్లో రహదారి భద్రతా నియమాలు పాటించాలని, విద్యార్థులు చెరువులు, వాగుల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దసరా పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## ప్రముఖ పంచాంగకర్త సిద్దిలింగయ్య స్వామికి లక్ష సాయం

### మానవత్వం చాటిన తాండూరు వీరశైవ సమాజం



**తాండూరు ఆక్టోబర్ 11(జనంసాక్షి)** నిత్యం భగవన్నామస్మరణతో, పంచాంగ శ్రవణంతో ప్రజలకు జ్ఞానబోధ చేసిన ప్రముఖ ధార్మిక ప్రవచనకర్త శ్రీ మడపతి సిద్దిలింగయ్య స్వామి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.వైద్యుల సూచన మేరకు ఆయనకు అత్యవసరంగా గుండె శస్త్ర చికిత్స చేయాల్సి ఉంది. అయితే ఆర్థిక స్థోమత లేక కుటుంబం ఇబ్బంది పడుతున్న తరుణంలో, తాండూరుకు చెందిన వీరశైవ సమాజం పెద్ద మనసు చాటుకుంది.ఈ సందర్భంగా వీరశైవ సమాజం అధ్యక్ష, కార్యదర్శులు స్పందిస్తూ జీవితాంతం సమాజానికి ధార్మిక సేవ చేసిన స్వామి వారికి అండగా ఉండటం మా బాధ్యత అంటూ లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.అంతేకాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న జగ్గు అనే మరో నిరుపేద వ్యక్తికి కూడా చికిత్స నిమిత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.

## కేశంపేట నూతన సీఐగా శ్రీనివాస్




**కేశంపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి):** మండల నూతన సిఐగా బి. శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. షాద్ నగర్ రూరల్ సిఐగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ నరహరి బదిలీపై వెళ్లారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని సిఐ శ్రీనివాస్ అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11( జనం సాక్షి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బౌరంపేట్ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీ లోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారుఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని, ప్రజా ప్రభుత్వం లో అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేసినట్లు నాయకులు తెలిపారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి నర్సారెడ్డి భూపతి రెడ్డి చేరిన నాయకులకు శు భాకాంక్షలు తెలియచేసారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి,బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి వీరారెడ్డి, నర్సారెడ్డి బాల్ రెడ్డి, దమ్మగారి వెంకటరెడ్డి,దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, జిల్లా ఫిషర్మన్ కాంగ్రెస్ చైర్మన్ పోచి మహేష్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాల్మన్ రాజు, బౌరంపేట్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతకింది సురేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో కూరపాటి జయకుమార్, దైవమణి,గంట శ్రీనివాస్, విశ్వనాథ్, రాజు, ప్రకాష్, భక్తవత్సల రెడ్డి, వెంకటేష్,గౌసుద్దీన్,శ్రీనివాస్, గంగాధర్, అనిల్, భాస్కర్, అనిల్ కుమార్, శంకర్, గణపతి అఖిల్, విశ్వనాథ్, వరలక్ష్మి, నాగలక్ష్మి, అఖిల్ తదితరులు ఉన్నారు

## కబ్జాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

### సర్వే రాళ్లు ఏర్పాటు చేసినంత మాత్రాన భూములకు రక్షణ లభిస్తుందా



**రాజేంద్రనగర్, అక్టోబర్10(జనంసాక్షి)**గండిపేట మండలంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు చేపట్టారు. భూముల హద్దులను గుర్తించి కబ్జాలను అరికట్టేందుకు సర్వే రాళ్లు, ఇనుప స్తంభాలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అయితే, కేవలం హద్దులు నిర్ణయించడం కాకుండా భూములపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 10, 34, 29లోని భూములతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ అధికారులు హద్దులు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో భూముల హద్దులు స్పష్టంగా లేకపోవడంతో ఆక్రమణలకు అవకాశం ఏర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఇనుప స్తంభాలు ఏర్పాటు చేసి, వాటి మధ్య తీగలు బిగిస్తూ భూములను గుర్తిస్తున్నారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించేందుకు చేపడుతున్న ఈ చర్యలు స్వాగతించదగినవే అయినప్పటికీ, ఆక్రమణలు జరగకుండా పటిష్ఠమైన పర్యవేక్షణ అవసరం. ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఆక్రమణదారులు మళ్లీ పాగా వేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలుచోట్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైన నేపథ్యంలో, మిగిలిన భూములనైనా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.ప్రభుత్వ స్థలాల విలువ రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో భూముల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆక్రమణలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ భూముల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అప్పుడే కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు వీలవుతుందని స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## బండారి లేఔట్ డివిజన్ ఎస్ సి సెల్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11( జనం సాక్షి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బండారి లేఔట్ డివిజన్ ఎస్ సి సెల్ నూతన కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు వాసు సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులు నియామక పత్రాలను అందజేశారు . అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాణి వాసు , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు డివిజన్ చైర్మన్ గుడ్ల అనిల్ కుమార్, వైస్ చైర్మన్లు గుడ్ల ప్రవీణ్ కుమార్, కె. రాజు, రెడ్డిమల రామ, డి. సంధ్యా రాణి, ఏ. సాయినాథ్, జనరల్ సెక్రటరీలు గుడ్ల నాగరాజు, మాదాస్ శివకుమార్, మెడిగడ్డ పులేంద్ర, కంబిలి బండప్ప, చెక్క పవన్ కుమార్, చింత కళ్యాణ్, కె. జీవన్ రాజు, కె. నరసింహారావు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్: అనంతు విజయ్ కుమార్ , కార్యదర్శులు, డివిజన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం

### 51 పోస్టులకు నోటిఫికేషన్

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఆక్టోబర్ 11(జనంసాక్షి)**తాండూరు నియోజకవర్గ మహిళలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుభవార్త అందించారు. తాండూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎంఆర్ మాట్లాడుతూ తాండూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో మొత్తం 51 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో 23 టీచర్లు, 28 ఆయాల పోస్టులు ఉన్నాయి. నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆన్ లైన్ దరఖాస్తుల ప్రక్రియ అక్టోబర్ 10 నుంచి 24 వరకు కొనసాగుతుందని, అర్హులైన మహిళలు అధికారిక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.తాండూరు ప్రాంతంలోని అర్హత కలిగిన మహిళలందరూ దరఖాస్తు చేసుకుని ఉపాధి అవకాశాన్ని పొందాలని ఎమ్మెల్యే కోరారు.

# యువత క్రీడల్లో రాణించేందుకు బాక్స్ క్రికెట్ దోహదం ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల అక్టోబర్ 11 (జనంసాక్షి)** యువత క్రీడల్లో రాణించేందుకు బాక్స్ క్రికెట్ దోహద పడుతుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని వికారాబాద్ రోడ్డులో మొహమ్మద్ పాషా నూతనంగా ఏర్పాటు చేసిన హుదా బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రికెట్ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు హుదా బాక్స్ క్రికెట్ మంచి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూధన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్ళ పల్లి నర్సింహులు, సర్పంచ్ లొంక శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు రవీందర్ రెడ్డి, కర్నె శివ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, రాజు, స్థానిక ప్రజలు, చేవెళ్ల మండల క్రికెట్ క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

## రూ.3 లక్షల మేర రైతుకు ఆస్తి నష్టం

### ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**చేవెళ్ల, అక్టోబర్ 11 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో సుమారు 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలో రైతు మంద్ర మల్లేష్‌కు సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి ఎప్పటిలాగే గొర్రెలను కొట్టంలోకి పంపించి నిద్రపోయాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత వీధి కుక్కల గుంపు గొర్రెల మందపై ఒక్కసారిగా దాడి చేసింది. ఆదివారం ఉదయం లేచి చూసేసరికి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన గొర్రెలు మృత్యువాత పడి కనిపించాయి. జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో రైతు మల్లేష్ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని, తమ కుటుంబ జీవనాధారం దెబ్బతిందని కన్నీరుమున్నీరయ్యాడు. వీధి కుక్కల బెడదతో ఆందోళన ఘటన విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని బాధిత రైతును ఓదార్చారు. గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, పశువులతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి గొర్రెల మృతితో తీవ్రంగా నష్టపోయిన రైతు మంద్ర మల్లేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్



**కొడంగల్, అక్టోబర్ 11 (జనం సాక్షి):**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ తెలిపారు. కొడంగల్ మండలం పలుగురాళ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని గోప్యానాయక్ తండలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని సర్పంచ్ మోతిలాల్, మున్సిపల్ వైస్ చైర్మన్‌శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాజు నాయక్, గోడల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివప్ప, సుభాష్ నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన తెలంగాణ స్టేట్ ఓబీసీ సాధన సమితి చైర్మన్

## డా. వెన్న ఈశ్వరప్ప



**పరిగి అక్టోబర్ 11 జనం సాక్షి ::** కేంద్ర ప్రభుత్వ నేషనల్ బ్యాక్వర్డ్ క్లాస్ కమిషన్ చైర్పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతి రిని తెలంగాణ స్టేట్ ఓబీసీ సాధన సమితి చైర్మన్ డా వెన్న ఈశ్వరప్ప మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో కలసి వారిని సన్మానించి తెలంగాణ రాష్ట్రంలోని బీసీల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలోని సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలోని 28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగినది. రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీల హక్కుల కోసం వివరించడం జరిగినది. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని, చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ లు కల్పించాలని కోరినారు. బీసీ ల సమస్యలను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ కులసంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# కోట్‌పల్లిలో తాగునీటి కష్టాలు

## పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

## రెండు నెలలుగా మరమ్మతులకు నోచుకోని బోరు



**కోట్‌పల్లి, అక్టోబర్ 11 (జనసాక్షి):** కోట్‌పల్లి మండల కేంద్రంలోని 10వ వార్డులో పాడైపోయిన బోరుతో స్థానికులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలల క్రితం బోరు పాడైపోయినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టిన నాథుడే కరువయ్యాడని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోకపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడైపోయిన బోరుకు వెంటనే మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించాలని 10వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# మొయినాబాద్ మండల్ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పులగల్ల కుమార్ ఎన్నిక



**మొయినాబాద్ జనం సాక్షి అక్టోబర్ 11::**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ పామెన భీం భరత్ సహకారంతో తన నివాసంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ ఆద్వర్యంలో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు పులగల్ల కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన పెద్దలు గౌరవ శ్రీ పామెన భీం భరత్ అన్న , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మొయినాబాద్ మండల్ ఊ మున్సిపల్ అధ్యక్షులు బొలిగిద్ద సత్యనారాయణ , విక్రమ్ రెడ్డి , మాజీ అధ్యక్షులు మానయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ ఇచ్చిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు పూర్తి కృషిని అందచేస్తానని తెలియచేస్తున్నాను.

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



**మల్కాజిగిరి అక్టోబర్ 11 (జనంసాక్షి)**కాకతీయ నగర్ డివిజన్ పరిధిలోని రేణుకానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు చింతమల్ల జయలక్ష్మి, నాయకుడు చింతమల్ల కపిలేశ్వర్ ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్స్ ట్యూట్ సౌజన్యంతో జరిగిన ఈ శిబిరంలో స్థానికులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేపట్టి తగిన ఆరోగ్య సలహాలు అందించారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసమే ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు యాదవ్, మల్కాజిగిరి సర్కిల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొట్టెల ధరణ్, చెన్నారెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ జాన్, అర్వరాజు, మహేశ్, మనోజ్ చారి, అక్బర్, రహీమ్, శ్రీనివాస్ గౌడ్, సాయి, శ్రీకాంత్‌లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న గొల్లూరి అంజయ్య కు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, వంజరి ప్రవీణ్ కరపే,రమేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయం

## మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్



**కేశంపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ గ్రామంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ గ్రామ ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం గొప్పదన్నారు. గ్రామంలోని మహిళలందరినీ తన తోటి ఆడపడుచులుగా భావించి, సోదరభావంతో మూడు సంవత్సరాలుగా చీరలు పంపిణీ చేస్తున్న ప్రేమ్ కుమార్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్. మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనురాధ పర్వత రెడ్డి, సర్పంచులు మంజుల జంగయ్య, ధనలక్ష్మి రామకృష్ణ, సులోచన శ్రీను, భారతి రవీందర్, భాస్కర్, ఉప సర్పంచులు నరేష్, దర్శన్, షకీల్, మాజీ సర్పంచులు యాదగిరి రావు, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, వెంకటేష్ యాదవ్, బీరప్ప, జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్, యాదగిరి, యాదయ్య, నాయకులు రాంరెడ్డి, జమాల్ ఖాన్, బాబు, నరేష్ యాదవ్, రాజు, సంతోష్, అంజయ్య, దశరథ్ యాదగిరి, నరేష్, బైకని శేఖర్, రాజు, గోపి రాము, సలీం, వెంకటేష్, నిరంజన్, నగేష్, శ్రీను, రామకృష్ణ రెడ్డి, ఉదయ్ గౌడ్, రవీందర్ గౌడ్, సుల్తాన్ పాష, వెంకట్రాం రెడ్డి, సత్యం, మాధవ్, అరవింద్ ప్రజాపతి, అసిఫ్, తకృఫ్, శ్రీశైలం యాదవ్, సురేష్, సందీప్ గౌడ్, సంతోష్ గౌడ్, కుమ్మరి రమేష్, కర్నెకోట హరీష్, శ్రీను, పోలెపోగు మాధవులు, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి సామెల్

## ఇబ్రహీంపట్నంలో సీపీఎం నిరసన



**రంగారెడ్డి, అక్టోబర్ 11 (జనంసాక్షి):**దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, యువజన, విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆదివారం ఇబ్రహీంపట్నంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులపై పోలీసుల ప్రవర్తనను ఖండించారు. సీపీఎం అఖిల భారత కార్యదర్శి ఎం.ఎ. బేబీ, పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, అరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యురాలు జ్యోతి, ఇతర కేంద్ర కమిటీ సభ్యులతో పాటు యువజన, విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతమాత్రం తగదన్నారు. సీపీఎం కేంద్ర కార్యాలయాలపై పోలీసులు దాడి చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రధాని మోదీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిందన్నారు. అయితే బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారనే సాకుతో ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన సుమారు 13 కోట్ల ఓట్లను దేశ వ్యాప్తంగా తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ దుర్మార్గపు చర్యకు నిరసనగా నేడు దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని జ్ఞానేష్ కుమార్‌చే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండివైఖరిని వీడాలని, లేని పక్షంలో ఎన్నికల కమిషనర్‌తో పాటు ప్రధాని మోదీ రాజీనామాను కూడా డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గరాములు, జగన్, అంజయ్య, గోరెంకల నర్సింహ, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, సీపీఎం నాయకులు ఆమనగంటి వెంకటేష్, ప్రభుదాసు, ప్రకాష్ కరత్, మహేష్, సాయికుమార్, విజయ్, యాదగిరి, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఎత్బార్ పల్లి మల్లని దాసు నియామకం



నియామక పత్రం అందజేస్తున్న చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, క్యారగరి శ్రీధర్

**మొయినాబాద్, అక్టోబర్ 11, జనంసాక్షి:**మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఎం. దాసు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం రంగారెడ్డి జిల్లా చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ నియామకం అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని క్యారగారి శ్రీధర్ ఈ సందర్భంగా సూచించారు. పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, జిల్లా నాయకుల సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ తదితర నాయకుల మార్గదర్శకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం మొయినాబాద్ మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా నియమితులైన ఎం. దాసు మాట్లాడుతూ, నా పైన విశ్వాసంతో నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే పార్టీ బలోపేతానికి కోసం అహర్నిశలుగా కృషి చేస్తానని మీ అందరి సమక్షంలో తెలియజేస్తున్నాను పార్టీ బలోపేతమే నా ఏజెండా అని వారు పేర్కొన్నారు, తదుపరి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బొలిగిద్ద సత్యనారాయణ మాజీ అధ్యక్షులు తమ్మలి మానయ్య, మాజీ మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి, గన్నెపాగ నరసింహారావు, బాలకృష్ణారెడ్డి కొండకళ్ళ చంద్రశేఖర్, మానుక మధుసూదన్,మరియు ఎత్ బార్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు



**కేశంపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ శివాలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో మొదటి రోజు అమ్మవారు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు కుంకుమార్చన చేసి హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే శంకర్ సహకారంతో గ్రామాభివృద్ధి

### సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి



**కేశంపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామపంచాయతీ బీసీ కాలనీలో ఆదివారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి గ్రామ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీస కవిత మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో బీసీ కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ నిధులు 4 లక్షల 50 వేల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు లచ్చి రామ్ నాయక్, పోగుల నర్సింలు, నరేష్, కావలి వసంత, చాపల కృష్ణమ్మ, కందెన సంతోష శివయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య, మాజీ ఎంపీటీసీ రంగయ్య, నాయకులు నర్సింహా రెడ్డి, గుత్తి శేఖర్, లాలమోని చంద్రయ్య, రాఘవ చారి, రామ్ రెడ్డి , సుధాకర్ రెడ్డి, గుత్తి పాపయ్య, అంతయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## తూలే కలాన్ లో దుర్గామాత పూజలో పాల్గొన్న సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11(జనం సాక్షి )** ఇబ్రహీంపట్నం మండలం తూలే కలాన్ గ్రామంలో దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.దేవీ నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి పూలమాల వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## చర్లపల్లి గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా రుద్రగోని రాంచందర్ గౌడ్

**కాప్రా, అక్టోబర్ 11 (జనం సాక్షి ):** చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా రుద్రగోని రాంచందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా రాగీరు నరసింహ గౌడ్, కోశాధికారిగా కాసుల శశికాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొడిగె రాములు గౌడ్,బిజ్జ ఆనంద్ రాజు గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బొడిగె శ్రీరాములు గౌడ్, జీడి శ్రీరాములు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాగీరు నాథంగౌడ్,బొడిగె క్రాంతి గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులురుద్రగోని రాంచందర్ గౌడ్, మాట్లాడుతూ గౌడ సంఘం సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి శ్రావణ్ కుమార్ గౌడ్, నిమ్మల అశోక్ గౌడ్,కె ఆనంద్ గౌడ్,బొడిగె రాజు గౌడ్,ఆర్ వెంకటేష్ గౌడ్,ఆర్ బాబు గౌడ్,ప్రభాకర్ గౌడ్,ఆర్ వినయ్ సాగర్ గౌడ్,బి ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కదం రాహుల్

### పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి: డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**జవహర్ నగర్ (జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీ చంద్రపురి కాలనీ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కదం రాహుల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నూతన అధ్యక్షుడు రాహుల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: కదం రాహుల్తన నియామకంపై కదం రాహుల్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నయ్య, డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గద్దం శ్రీనివాస్, ఏ బ్లాక్ అధ్యక్షుడు మాట్లా శ్రీనివాస్, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్, మాట్లా వినయ్ కుమార్, వెంకటేష్, భాస్కర్, సోమేష్ చారి, కాలేశా, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యలపై గళమెత్తే వారికే ప్రాధాన్యం ఇవ్వాలి

### పట్టభద్రుల ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్




**ఖైరతాబాద్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** పట్టభద్రుల సమస్యలపై గళమెత్తే వారికే ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత పాత్ర కీలకమ ని పేర్కొన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం పౌరుల కు కల్పించిన పాశుపతాస్త్రమని, దానిని బాధ్యతా యుతంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వా మ్యాన్ని బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 'సోమా జిగూడ, ఖైరతాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మహేశ్ యాదవ్ తో కలిసి ఆయన నూత న పట్టభద్రులతో ముఖాముఖి ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటర్లుగా నమోదు చేసుకోవా ల్సిన అవసరం, ప్రజాస్వామ్యంలో యువత పాత్ర, అభ్యర్థుల ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాల్సి న అంశాలపై చర్చించారు. చదువుకున్న యువత ఓటు హక్కు వినియోగంపై ఎందుకు నిర్లక్ష్యం వహి స్తున్నారని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రజాస్వా మ్యంలో విద్యావంతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి పట్టభద్రుడు ఓటు వేయడాన్ని బాధ్యతగా భావించాలని సూచించారు. పట్ట భద్రుల సమస్యలు, హక్కులపై చట్టసభల్లో గళమెత్తే అభ్యర్థులను గుర్తించి ఎన్నుకోవాలని అన్నారు. అభ్యర్థుల పనితీరు, నిరుద్యోగ సమస్య లపై వారి వైఖరి, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓట ర్లుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువ త రాజకీయాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగిం చు కున్నప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# పండుగలు మన సంప్రదాయాలకు ప్రతీకలు

### ఫీస్ట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**అమీర్‌పేట్ (జనం సాక్షి):** పండుగలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అవి మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తాయని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి బన్సీలాల్‌పేట డివిజన్‌లోని ఐడీహెచ్ కాలనీలో ఉన్న అవర్ లేడీ ఆఫ్ హెల్త్ చాపెల్ చర్చిలో నిర్వహించిన ఫీస్ట్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు ఫీస్ట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తారని, చివరి రోజున మేరీమాత ఊరేగింపు చేపడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను డిసెంబర్ 25న ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. క్రైస్తవులు ప్రతి ఆదివారం చర్చికి వెళ్లి ప్రార్థనలు చేయడంతో పాటు, ఫాదర్లు బోధించే సూక్తులను శ్రద్ధగా ఆలకిస్తారని చెప్పారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు ప్రతాప్, నవీన్ కుమార్, అధ్యక్షుడు జోసెఫ్ సన్నీ, ప్రధాన కార్యదర్శి ఫాదర్ రాజు, ఉపాధ్యక్షుడు శశిరాజ్, ఆంథోని, ఫ్రాన్సిస్ జేవియర్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు కొత్తూరు వెంకట్, గజ్జెల శ్రీనివాస్, వెంకటరమణ, సురేష్, వినోద్, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# 11వ వార్డులో నీటి సమస్యకు పరిష్కారం చూపిన కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల, అక్టోబర్ 11 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో నీటి కొరతను నివారించేందుకు వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూధన్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ఆయన ఏర్పాటు చేయించిన రెండు బోరు పంపులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలంతా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కర్నె శివప్రసాద్, టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మల్గారి కార్తిక్ రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్



**మహేశ్వరం,అక్టోబర్11(జనం సాక్షి):** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోతర్ల సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ... ఓబీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి,, బీజేపీ నాయకులు మోతే యాదయ్య, చిందం జంగయ్య, రవీందర్ రెడ్డి, రాఘవేందర్, ఆకుల నరేష్,పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి నవరాత్రి ఉత్సవాల ఆహ్వానం



**ఖైరతాబాద్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌ను సేవా భాయా సేవా సంఘ్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వ కంగా కలిసి, శ్రీ నవరాత్రి దేవి పూజా కార్యక్రమానికి ఆహ్వానించారు. కమిటీ తరఫున పి. చరణ్ సింగ్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల విశిష్టతను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణలో ఇటువంటి వేడుకల ప్రాముఖ్యతను కమిటీ ప్రతినిధులు వివరించారు. నవరాత్రి ఉత్సవాలు దుర్గామాత ఆరాధనతో పాటు ధర్మం, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతకు ప్రతీకలని కునాల్ రాథోడ్, హరి సింగ్ జాదవ్, వికాస్ జాదవ్ పేర్కొన్నారు. ఉత్సవాలకు ప్రధాన న్యాయమూర్తి హాజరై తమ సాన్నిధ్యంతో కార్యక్రమాన్ని గౌరవప్రదం చేయాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరిపై శ్రీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



**మొయినాబాద్, అక్టోబర్ 11, జనంసాక్షి:**మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన గొల్లపల్లి భూపాల్ రెడ్డి గురుస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా తన వంతు రూ. 1లక్ష 23వేల 717 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేయగా.. విరాళ మందచేసిన గురుస్వామి గొల్లపల్లి భూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ గౌడ్ మాడి బల్వంత్ రెడ్డి రవీందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి రమేష్ సాయిపాల్ రెడ్డి సామ సురేందర్ రెడ్డి సామ వెంకట్ రెడ్డి బంటి వరుణ్ రెడ్డి విక్రమ్ రెడ్డి జంగయ్య గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**ఎల్బీనగర్, అక్టోబర్ 11 (జనం సాక్షి):** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీలో అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఎంపికలో ముత్యాల విజయ మొదటి, అరుణ రెండో, శోభారాణి మూడో బహుమతి సాధించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేక్ ను పట్టుకున్న స్నేక్ క్యాచర్ సద్దాం



**మర్పల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి)** ఎవరైనా పామును చూడగానే ఒక్కసారిగా హడలిపోతారు. కానీ అతను మాత్రం చాకచక్యంగా పాములను పట్టేసి తన వద్ద ఉన్న సంచిలో వేసుకొని వెళ్తాడు. శనివారం మర్పల్లి మండల కేంద్రానికి చెందిన మన్సూర్ ఇంట్లోకి ఒక పెద్ద పాము వచ్చింది. ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. వెంటనే ఎంఆర్ఎఫ్ పారిశ్రామాలో పాములను పట్టే పని చేస్తున్న కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన సద్దాంకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సద్దాం వెంటనే మర్పల్లి గ్రామానికి వచ్చి పామును వెతికి పట్టుకున్నాడు. పట్టుకున్న పామును సురక్షితమైన అడవి ప్రాంతాలలో వదిలేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సద్దాం మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రతను తట్టుకోలేక విష సర్పాలు బయటకు వస్తున్నాయని తెలిపారు. ప్రజలు భయపడకుండా పాము కనిపిస్తే వెంటనే 9666292282 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని సురక్షితమైన అడవి ప్రాంతాలలో వదిలేస్తామని ఆయన తెలిపారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు

### శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి



**అమీర్‌పేట్ (జనం సాక్షి):** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం హైదరాబాద్‌లోని బల్కంపేట శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల తొలి రోజు సందర్భంగా శ్రీ బాలా త్రిపురసుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాపాలన ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్త

### ఐఐఎం కన్వోకేషన్ నుంచి సర్టిఫికెట్ అందుకున్న బత్తుల సంతోష్ కుమార్



**మహేశ్వరం,అక్టోబర్ 11(జనంసాక్షి):**తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధి ఆర్థిక సాధికారతకు కృషి చేస్తానని ఐఐఎం రంగారెడ్డి జిల్లా సమన్వయకర్త బత్తుల సంతోష్ కుమార్ అన్నారు.ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్(ఐఐఎం) జమ్మూలో దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో నిర్వహించిన బిజినెస్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ పూర్తి చేసినందుకు బత్తుల సంతోష్ కు కన్వోకేషన్ సర్టిఫికెట్ ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... వ్యాపార నిర్వహణ విస్తరణ ,వ్యూహాత్మక, ప్రణాళికలు,పారిశ్రామిక నైపుణ్యాలు విలువైన జ్ఞానాన్ని పొందానన్నారు.ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహికులను ప్రోత్సాహం కల్పిస్తామన్నారు.సంతోష్ ను ఐఐఎం జమ్మూ చైర్మన్ ప్రొఫెసర్ బి.ఎస్ సాహయ్ అభినందించారు.బిజినెస్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గా కీలక పాత్ర పోషించారు.

## పద్మావతి కాలనీ ఆర్చ్‌కు భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** కుషాయిగూడ పరిధిలోని పద్మావతి కాలనీలో నూతనంగా నిర్మించనున్న ఆర్చ్ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలకు ప్రత్యేక గుర్తింపునిచ్చే విధంగా ఆర్చ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి,పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

### చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామెన భీమ్ భరత్

### మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పలుగుట్ట నర్సింలు



**శంకర్ పల్లి, అక్టోబర్ 11(జనం సాక్షి)**దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామైన భీమ్ భరత్ స్పష్టం చేశారు.శంకర్ పల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పలుగుట్ట నర్సింలు (మహాలింగాపురం) శంకర్పల్లి మునిసిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుంటి దేవయ్య లకు ఆదివారం నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, డైరెక్టర్ రవీందర్ రెడ్డి, గణపురం ప్రసాద్, సంజయ్, దయానంద గౌడ్,చంద్రశేఖర్ శశికాంత్, కిరణ్, నవీన్ గూడూరు శ్రీను, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో వైభవంగా అమ్మవారి శరన్నవరాత్రులు ప్రారంభం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



**అల్వాల్, అక్టోబరు 11 (జనంసాక్షి ):** అల్వాల్‌లో సురేష్ ఎలక్ట్రికల్ యాజమాన్యం సురేష్, రవితో పాటు రాజు, రమ దంపతుల సహకారంతో తొమ్మిదేళ్లుగా నిర్వహిస్తున్న అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11( జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ఇటీవల జరిగిన కార్మిక సంఘాల ఎన్నికల్లో జీడిమెట్ల డిపో నుంచి బరిలోకి దిగిన ఎంప్లాయిస్ యూనియన్ -ఈఎంయూ - ఎన్ఎంయూ కూటమి ప్రత్యర్థి కూటమి అయినా ఈడబ్ల్యూయూ - టిడబ్ల్యూయూ - ఐఎన్టియుసి కూటమిపై 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా జలిగం రాకేష్ అధ్యక్షులుగా గెలుపొందారు.ఈ సందర్భంగా ఆదివారం ఉదయం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జీడిమెట్ల డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ - ఈఎంయూ - ఎన్ఎంయూ కూటమి సభ్యులు గౌరవాధ్యక్షులు జలిగం రాకేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ....కార్మిక సంఘాల ఎన్నికలలో గెలుపు కార్మికుల సంక్షేమం పట్ల నూతన కమిటీ సభ్యులపై మరింత బాధ్యతను పెంచుతుందని, కార్మిక సంక్షేమం విషయంలో నూతన కమిటీకి నావంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన జలిగం రాకేష్ ను ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ కోల రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రాపోలు, బాబు, అధ్యక్షులు జ్ఞానేశ్వర్, జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సభ్యులు పాషా, అంకం రావు, బిఎల్.నారాయణ, మహిళా నాయకురాలు క్రిష్ణా భాయ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలే రైతు మృతికి కారణం

### బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి డిమాండ్

**నవాబుపేట అక్టోబర్ 11( జనం సాక్షి )**విద్యుత్ కోతలు,ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యమే రైతు జుకమొళ్ల శ్రీనివాసరెడ్డి మృతికి కారణమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి ఆరోపించారు. నవాబుపేట మండలం ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి విద్యుదాఘాతంతో మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లిన శ్రీనివాసరెడ్డి బోరు మోటారు స్టార్టర్ వద్ద విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన ప్రభుత్వం, కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు .విద్యుత్ సరఫరా, భద్రతా చర్యల విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని దయాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.



భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, పరికరాలను సరిచేయాలని కోరారు. రైతుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

## దుర్గామాత వార్షికోత్సవాలు సోదర భావంతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### నవాబుపేట్ ఎస్సై గిరి

**నవాబుపేట్ అక్టోబర్ 11 (జనం సాక్షి):**నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలోదుర్గామాత ఉత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశంనవాబుపేట్:దుర్గామాత ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశంలో ఉత్సవ నిర్వాహకులకు ఎస్సై గిరి మరియు పోలీసులు పలు సూచనలు చేశారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని, విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని, ప్రజలకు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అలాగే



ఉత్సవాల సందర్భంగా ఇతర మతాల పట్లగౌరవభావంతోవ్యవహరించాలని, ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, వివాదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడరాదని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, విద్వేషపూరిత పోస్టులు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజలందరూ పోలీసులకు సహకరించి దుర్గామాత ఉత్సవాలను సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పోలీసులు కోరారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

### కుటుంబానికి అండగా ఉంటామని హామీ

**నవాబ్ పేట్ అక్టోబర్ 11( జనం సాక్షి):**వరి పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లిన రైతు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.నవాబ్ పేట ఎస్సై గిరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన జుకమొళ్ల శ్రీనివాసరెడ్డి (50) ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో వరి పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లాడు. బోరు మోటారు స్టార్టర్ డబ్బాను ఆన్ చేసే క్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు చేతులకు,గొంతుకు తగలడంతో షాక్‌కు గురై మృతి చెందినట్లుమృతుడి భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన రైతు జుకమొళ్ల శ్రీనివాసరెడ్డి విద్యుదాఘాతంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు. రైతు మృతి బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.



## గొల్లగూడ గ్రామంలో బొడ్డెమ్మలను వాగులో వేయడానికి రోడ్డును శుభ్రం చేస్తున్న గ్రామ సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ మహేందర్

**నవాబుపేట్ అక్టోబర్ 11 (జనం సాక్షి ):**బతకమ్మ సంబరాలు జరుగుతున్న సందర్భంగా ఎంగిలి బతుకమ్మలను నీటి కుంటలో వేయుటకు వెళ్లడానికి రోడ్డుదారి పక్కన ఉన్న గడ్డిగాదాన్ని శుభ్రం చేస్తున్న నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ కవిత శేఖర్ ఆధ్వర్యంలో గొల్లగూడ గ్రామం నుండి వాగు వరకు జెసిబి తో రోడ్డును శుభ్రం చేస్తున్న సర్పంచి కవిత శేఖర్, ఉప సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఏడు రోజుల బతుకమ్మ ఆటలు అంగరంగ వైభవంగా గ్రామంలోని మహిళలు అందరూ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఉప సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్క మహిళలు అందరూ ఏకమై బతుకమ్మ సంబరాలు మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడ నిర్వహించని సంబరాలు గొల్లగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించాలని వారు తెలిపారు. బతకమ్మ సంబరాలకు కావలసిన సదుపాయాలన్నీ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని మహేందర్ తెలిపారు. అందుకు అమ్మలు అక్కలు చిన్నారి చిన్ని చెల్లెలు అందరూ ఏకమై 9 రోజులు పథకం సంబరాలను పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ తెలిపారు. గొల్లగూడ గ్రామం నుండి వంతెన వాగు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డిని, పొదలను, చెట్లను తీసివేసి రోడ్డును శుభ్రం చేయాలని బతుకమ్మ ఆడుకునే మహిళలకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని మహేందర్ తెలిపారు. ఈ క్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల హక్కుల కోసం గొంతెత్తితే అరెస్టులా

### కొడంగల్‌లో అక్రమ అరెస్టులను ఖండించిన పరిగి బీఆర్ఎస్ నాయకులు



**పరిగి అక్టోబర్ 11 జనం సాక్షి:**కొడంగల్‌లో ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతున్న బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు ని, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషా ని కొడంగల్ పోలీసులు అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కేవలం ఆశా వర్కర్ల సమస్యలు, హక్కులపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకున్నామని, ఎలాంటి ర్యాలీలు గానీ, ఆందోళన కార్యక్రమాలు గానీ నిర్వహించడం లేదని స్పష్టం చేసినప్పటికీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు ఆర్. ఆంజనేయులు గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ , సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి , కౌన్సిలర్లు జాక్ రవికుమార్ , మీదిగడ్డ శ్రీనివాస్, ఆంజనేయులు , శశాంక్ రెడ్డి , నరేష్ యాదవ్ ఎతీం లీగల్ సెల్ చైతన్య కిరణ్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఆశా వర్కర్ల హక్కుల కోసం పోరాడే గొంతుకలను అరెస్టులతో ఆపలేరు. కార్మికుల హక్కుల సాధనకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఢిల్లీ నిరసనకారుల అరెస్టులను ఖండిస్తున్నాం

### జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: సీపీఎం నేత ఇ. నర్సింహ



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 11 (జనం సాక్షి ):**ఢిల్లీలో నిరసన తెలిపిన ఉద్యమకారులను అరెస్టు చేయడంతో పాటు, సీపీఎం కేంద్ర కమిటీ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ సహా పలువురిని నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఇ. నర్సింహ అన్నారు.అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరసనకారులను అడ్డుకునేందుకు మెట్రో రైళ్లు, విమాన ప్రయాణాలకు ఆటంకాలు కల్పించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినా లక్షలాది మంది యువత ఉద్యమాన్ని ఆపలేకపోయిందని పేర్కొన్నారు.జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గుండె శివకుమార్, జంగయ్య, శివ, మహేష్, అలేటి, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఎన్ కాలనీలో వైభవంగా దుర్గామాత ప్రతిష్ఠ



**బోడుప్పల్-జనంసాక్షి::**దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మేడిపల్లి పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాలనీలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాలు, పూజా కార్యక్రమాల నడుమ అమ్మవారిని ప్రతిష్ఠించడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి పూజలు, హోరతులు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు భక్తులకు అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘం ప్రతినిధులు వెల్లడించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మహ్మద్ దావూద్



**ధారూర్ అక్టోబర్ 11(జనంసాక్షి)**స్వదేశీ పర్యటన ముగించుకొని వికారాబాద్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆదివారం మాజీ వార్డు సభ్యులు ధారూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ దావూద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆత్మీయంగా పలకరించారు.

## జవహర్ నగర్ ఆదర్శనగర్ లో సిపిఐ శాఖ పునర్నిర్మాణ మహాసభ



**జవహర్ నగర్ అక్టోబర్ 11: (జనంసాక్షి )**జవహర్ నగర్ పరిధిలోని ఆదర్శనగర్‌లో సిపిఐ శాఖ పునర్నిర్మాణ మహాసభ అట్టహాసంగా నిర్వహించబడింది. కామ్రేడ్ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన ఈ సమావేశం ఘనంగా జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశరథ్ హాజరయ్యారు.స్థానిక సమస్యలపై చర్చసమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశరథ్, కామ్రేడ్ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో సంఘంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని, స్థానిక అభివృద్ధిలో యువత ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. బస్తీ సమస్యలు ఆదర్శనగర్ బస్తీలోని ప్రాథమిక సౌకర్యాలు, స్థానికంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ప్రజల అవసరాలపై కూలంకషంగా చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఆదర్శనగర్ నూతన కమిటీ ఎన్నికఈ మహాసభ సందర్భంగా ఆదర్శనగర్ శాఖ పునర్నిర్మాణంలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కామ్రేడ్ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన బాధ్యులను ప్రకటించారు: శాఖ కార్యదర్శి: పోలోజ్ కిరణ్ కుమార్.సహాయ కార్యదర్శి: గట్టు చిరంజీవికార్యవర్గ సభ్యులు: పోలోజ్ బాలాచారి వడ్ల పాండుఎం. అశోక్ చారి,కృష్ణ, చెన్నయ్యనూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బస్తీ సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ,ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులో ఉంటారని నాయకులు ఆకాంక్షించారు.

## శ్రీ నాగరేశ్వర దేవస్థానం నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు కమిటీ నియామకం ఉత్తర్వులు జారీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్

**తాండూరు ఆక్టోబర్ 11(జనంసాక్షి)**తాండూరు పట్టణంలోని శ్రీ నాగరేశ్వర దేవస్థానంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 09-10-2026 నుండి 20-10-2026 వరకు జరగనున్న నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఈ కమిటీని నియమించారు.కమిటీ సభ్యులు..చైర్మన్ . తర్లపల్లి భాను కుమార్,కమిటీ సభ్యులు కల్వ స్వాతి మెంబర్ ఎస్. సత్యనారాయణ, సి. పునీత్ కుమార్,దాచా చంద్రశేఖర్,కల్వ రాజవంశీ, కల్వ అనిల్ కుమార్ నియమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రి వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను, అంటే పూజా కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రత, రద్దీ నియంత్రణ మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లను ఈ కమిటీ సమన్వయం చేసుకుని పర్యవేక్షిస్తుంది. ఆలయ అధికారులు మరియు సంబంధిత అధికారులతో సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబర్ 12 (జనం సాక్షి)**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు హయత్‌నగర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని మహా గాయత్రి కాలనీలో నిర్వహించిన తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవాళికి ఉన్న అనుబంధానికి ప్రతీక అని అన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పేర్కొన్నారు.పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఇలాంటి గొప్ప పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, మహా గాయత్రి కాలనీ



అధ్యక్షుడు దేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి మాలిగ లింగం కురుమ, గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు చుక్క రెడ్డి, మంగులాల్, బ్రహ్మం, రఘునాథ్ ప్రసాద్, ఉమాకాంత రావు, చిన్నకోటయ్య, వేణుగోపాల్ రెడ్డి, నీరుడు రమేష్, ప్రవీణ్ రెడ్డి, శంకర్ రాథోడ్, సోమయ్య చారి, జీపీ ఆచార్య తదితరులు పాల్గొన్నారు. మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కేశంపేట, అక్టోబర్ 11( జనం సాక్షి ) :** మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికే మల్లేశ్ తండ్రి రామయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదివారం మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వేములనర్వ లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కటికె రామయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనుమగల్ల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గూడ విరేష్,మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, సీఐటీయూ నాయకులు రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ లు రాజేందర్ రెడ్డి , మనోహర్, రావుల పెంటయ్య, లింగం, సర్పంచులు ఎదిరే నాగేశ్వర్, కె. చప్లి



భాస్కర్ నాయక్, లంకాల సురేష్ రెడ్డి,పల్లెమోని సువర్ణ నర్సింహా, పల్లె ఆనంద్, వి. సుజాత హనుమంతు నాయక్, అశోక్, కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనాథ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, సీనియర్ నాయకులు కోడూరు రాములు, రూప్లా నాయక్, కిషన్ నాయక్, తుమ్మల గోపాల్, అంజయ్య,ప్రకాష్, కుమార్, రాఘవేందర్, మల్లేష్, దర్శన్, యాదగిరి, పాల్గొన్నారు.

## దేవర యంజాల్లో బతుకమ్మ పండుగలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క

### మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క

**శామీర్‌పేట, అక్టోబర్ 11 (జనం సాక్షి )** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్ టిపిపిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, పీసరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీల వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా (ఆర్ డబ్ల్యూ ఎస్), స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన భవిష్యత్ తరాలకు మనం అందించే గొప్ప వారసత్వం, ఆస్థి, అంతస్తూ ఏదైనా ఉందంటే మన సంస్కృతి, మన ఆట, మన పాట, మన జీవన విధానం మన పూర్వీకులు అందించిన గొప్ప రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ఘనంగా మహిళలను ఆహ్వానించి వారికోసం బతుకమ్మ ఆటల ఫోటోలను నిర్వహించిన టిపిపిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ సంబరాల్లో



డాక్టర్ సిహెచ్ ప్రీతి రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నాయకులు మహేష్ గౌడ్, పెండం లక్ష్మీనారాయణ, పెద్దఎత్తున మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్‌గా బేగరి సుశాంత్

### చేవెళ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఈదులపల్లి రాములు నియామకం

**చేవెళ్ల, అక్టోబర్ 11 (జనంసాక్షి)** చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా బేగరి సుశాంత్, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఈదులపల్లి రాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ క్యారగరి శ్రీధర్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బేగరి సుశాంత్ మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా, చేవెళ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన ఈదులపల్లి రాములు మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో తన



బాధ్యతలను నిర్వర్తిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

### కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నాం సుధీర్ రెడ్డి




హయత్ నగర్, అక్టోబర్ 11 (జనం సాక్షి) : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ (ప్రస్తుత లెక్చరర్స్ కాలనీ డివిజన్) పరిధిలోని సీఎస్ఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి జక్కిడి రఘువీర్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన సొంత స్థలాన్ని దానం చేసిన ముత్యాల చంద్రశేఖర్‌ను, ఆ స్థలంలో సొంత నిధులతో భవనాన్ని నిర్మించుకున్న కాలనీ వాసులను అభినందించారు. కాలనీ ప్రజలంతా ఐకమత్యంతో ఉంటూ అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కృషితో కాలనీలో డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్ల వంటి మౌలిక సదుపాయాల పనులు చాలావరకు పూర్తయ్యాయని, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని కాలనీ వాసులు తెలిపారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, ఉద్యమకారుడు వెంకటరెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కేకేఎల్ గౌడ్, నాగార్జున, కాలనీ అధ్యక్షుడు రజనీకాంత్, గౌరవ అధ్యక్షుడు సత్తిపండు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఊరెళ్తున్నారా.. ఇంటికి భద్రత ఉందా?

### దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్

కీసర, అక్టోబర్ 11 (జనంసాక్షి) : దసరా పండుగ సెలవుల్లో ప్రజలు స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కీసర పోలీస్ ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్ సూచించారు. ఇళ్ల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. దసరా సెలవుల నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్ సూచించారు. ప్రయాణానికి వెళ్లే ముందు ఇంటి తలుపులకు నాణ్యమైన తాళాలు వేయాలని, కిటికీలు సక్రమంగా మూసివేయాలని తెలిపారు. ఇంటి ముందు వార్తాపత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా, వాటి సరఫరాను తాత్కాలికంగా నిలిపి వేయాలని సూచించారు. అవి పేరుకుపోవడం ద్వారా ఇల్లు ఖాళీగా ఉన్న విషయాన్ని దొంగలు గుర్తించే అవకాశం ఉందన్నారు. ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు. తాము ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి తెలియజేయాలని, అవసరమైతే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని



కోరారు. ప్రయాణ వివరాలను సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని తెలిపారు. కాలనీలు, గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు అనుమానా స్పదంగా సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని బిక్కి రమేష్ కోరారు. చుట్టుపక్కల ఇళ్లపై నిఘా ఉంచుతూ అనుమానాస్పద కదలికలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని, దసరా పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## దివ్యసాకేతంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శంషాబాద్,అక్టోబర్11(జనంసాక్షి) : దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో తొలిరోజు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీయాగం నిర్వహించగా, చిత్తా నక్షత్రం సందర్భంగా శ్రీ సాకేత రామచంద్రునికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.



# ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

### మూఢనమ్మకాలు, కులవివక్షపై పోరాడాలి

### జేవీవీ మహాసభల్లో ఎంపీ మల్లు రవి, ప్రొఫెసర్ నాగేశ్వర్ పిలుపు

హైదరాబాద్, అక్టోబరు 11 (జనంసాక్షి)

మూఢనమ్మకాలు, కులవివక్ష నిర్మూలనకు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక (జేవీవీ) కార్యకలాపాలను క్షేత్రస్థాయికి విస్తరించి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన ఫలాలు అన్ని వర్గాలకూ అందేలా ప్రజా విజ్ఞాన ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని సీసీఆర్‌టీ వేదికగా శని, ఆదివారం రెండు రోజులు జరిగాయి. ప్రారంభమైన జేవీవీ తెలంగాణ ఆరో రాష్ట్ర మహాసభల్లో వారు మాట్లాడారు.

**వివక్షను ప్రశ్నించాలి..**




సంస్కృతి, సంప్రదాయాల పేరుతో కొనసాగుతున్న మూఢనమ్మకాలు, వివక్షను ప్రశ్నించాలని ఎంపీ మల్లు రవి సూచించారు. ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు కొన్ని వర్గాలు ప్రజల్లో భయాలను సృష్టిస్తున్నాయని విమర్శించారు. గ్రామాల్లో నీటి వినియోగం, దేవాలయాలు, పాఠశాలల్లో ప్రవేశాల విషయంలో ఇప్పటికీ వివక్ష కొనసాగడం ఆందోళనకరమన్నారు. దళితులు తాకారనే కారణంతో నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం వంటి చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పెళ్లిళ్లు, చావుల పేరుతో పేద కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని బోధించేవారు ముందుగా తమ జీవితాల్లో ఆచరించాలని స్పష్టం చేశారు.




**క్షేత్రస్థాయిలో విజ్ఞాన ప్రచారం..: మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్**

శాస్త్ర, సాంకేతిక ఫలాలు ప్రజలందరికీ అందాలంటే బలమైన ప్రజా విజ్ఞాన ఉద్యమం అవసరమని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. కేశంపేట గ్రామంలో చెరువును దెయ్యం ఆవహించిందనే ప్రచారంతో ప్రజలు ఆ నీటిని తాగేందుకు భయపడిన ఘటనను ప్రస్తావించారు. ఇలాంటి అపోహలను తొలగించేందుకు సైన్స్ ప్రచారాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా కులవివక్ష, కులం పేరుతో హత్యలు కొనసాగడం సమాజంలోని వైరుధ్యాలకు నిదర్శనమన్నారు. క్రీడాకారిణి పీవీ సింధు విజయాల కంటే ఆమె కులం గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపడం సామాజిక ఆలోచనా విధానంలోని లోపాలను తెలియజేస్తోందని పేర్కొన్నారు.

**అశాస్త్రీయ ప్రచారాన్ని తిప్పికొట్టాలి : గ్రంథాలయాల చైర్మన్ మహ్మద్ రియాజ్**

దేశంలో సైన్స్‌కు వ్యతిరేకంగా విషప్రచారం జరుగుతోందని తెలంగాణ గ్రంథాలయాల చైర్మన్ మహ్మద్ రియాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో జరిగే అకృత్యాలను ప్రశ్నించే బుద్ధుడి వారసత్వాన్ని కొనసాగించాలని సూచించారు. శాస్త్రీయ విజ్ఞాన ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించేలా రచయితలు, మేధావులు విస్తృతంగా రచనలు చేయాలని కోరారు.

**విజ్ఞానంతోనే ఆరోగ్యకర సమాజం : నిమ్స్ మాజీ డైరెక్టర్ దాసరి ప్రసాదరావు**

ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు విజ్ఞాన ప్రచారాన్ని విస్తృతం చేయాలని నిమ్స్ మాజీ డైరెక్టర్ దాసరి ప్రసాదరావు సూచించారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేసి ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించాలని నిన్ డైరెక్టర్ మహతాబ్ ఎస్. బాన్జీ పేర్కొన్నారు. మూఢనమ్మకాలను ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని సీసీఎంబీ మాజీ డైరెక్టర్ సిహెచ్. మోహన్‌రావు అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ వివక్షకు వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలు దిల్షాద్ పిలుపునిచ్చారు.

**ప్రజలకు చేరువగా కార్యక్రమాలు**

జేవీవీ కార్యకలాపాలను మరింత లక్ష్యబద్ధంగా నిర్వహించి, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలు చేపట్టాలని పలువురు వక్తలు సూచించారు. శాస్త్రీయ దృక్పథం పుస్తకాలు, ప్రసంగాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలో ప్రతిబింబించాలన్నారు. మూఢనమ్మకాలు, వివక్ష, అశాస్త్రీయ ఆచారాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీ..: అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ రజనీ, ఎస్.జితేందర్**

6వ రాష్ట్రమహాసభలో ఆదివారం వివిధ జిల్లాల నుండి చర్చల అనంతరం ప్రతినిధుల సమక్షంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

**జనవిజ్ఞాన వేదిక తెలంగాణ :** రాష్ట్ర కమిటీ (2026–28) గౌరవాధ్యక్షులు డాక్టర్ దాసరి ప్రసాదరావు, డాక్టర్ సిహెచ్ మోహన్ రావు, డాక్టర్ మెహతాబ్ ఎస్.బాంజీ, అధ్యక్షులుగా డాక్టర్ రజనీ (హైదరాబాద్) ఉపాధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్ (నిజామాబాద్) అలవాల నాగేశ్వరరావు (ఖమ్మం) రావుల వరప్రసాద్ (మేడ్చల్) వెంకటరమణ (రంగారెడ్డి) ప్రధాన కార్యదర్శి ఎస్.జితేందర్ (వనపర్తి) కార్యదర్శులు ఎన్.రవీందర్ రెడ్డి (ఆదిలాబాద్) ఎం.శ్రీనివాస్ (మేడ్చల్) తుమ్మ సత్యం (సిద్దిపేట) శ్రీనివాసరావు (జనగాం) కె.బి.ధర్మప్రకాష్ (హనుమకొండ) కోశాధికారి లింగస్వామి (హైదరాబాద్) సబ్ కమిటీ కన్వీనర్లు (విద్య) డా. అందె సత్యం (సూర్యాపేట) ఆరోగ్యం ఎన్. శ్రీనివాసరావు (హైదరాబాద్) శాస్త్ర ప్రచారం టి.శ్రీనాథ్ (హనుమకొండ) పర్యావరణం కో ఆప్షన్ చెకుముకి, ప్రచురణలు రాజా రాజా (హైదరాబాద్)తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు చెలిమెల రాజేశ్వర్, కార్యదర్శి రాజా రాజా, ప్రొఫెసర్ రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్లు బీవీఎన్. రెడ్డి, కట్ట సత్యప్రసాద్, జితేందర్, ఎం.శ్రీనివాస్, రజని, నాగేశ్వర్, కోశాధికారి నాగరాజు, కార్యదర్శులు లింగస్వామి, వరప్రసాద్, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, విమల, వెంకట రమణారెడ్డి, టి.శ్రీనాథ్, ఆనంద్ కుమార్, రవీందర్, శాంతి పాల్గొన్నారు.





## రాష్ట్ర రాజధాని 310వ అన్నదాన కార్యక్రమం

**హైదరాబాద్ :** ఆకలితో అలమటిస్తున్న వారికి కనీసం ఒక్కపూటైనా ఆహారం అందించి, వారి ఆకలి తీర్చాలనే మానవతా దృక్పథంతో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 310వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము. నగరంలోని రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల కుటుంబాలను గుర్తించి వారికి ఆహార పొట్లాలను అందజేశాము. ఈ అన్నదాన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు కుషాల్, రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం కేవలం సేవ మాత్రమే కాదు, అది మానవత్వానికి ప్రతీక. సమాజంలో ఆకలితో ఉన్నవారికి తోచిన ఆహారం అందించి ఆకలి తీర్చాలి.

## గ్యార్వీ షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న తలసాని



**అమీర్‌పేట్ (జనం సాక్షి):** సనత్‌నగర్ బస్టాండ్ సమీపంలోని దర్గాలో శనివారం రాత్రి నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ వేడుకల్లో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డితో పాటు నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, ఫాజిల్, జమీర్, నిర్వాహకులు ఖలీల్, జావీద్, ఖలీమ్, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ మాత ఆలయంలో నేడు తృతీయ వార్షికోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, అక్టోబర్11 (జనంసాక్షి) :** శ్రీ వెంకటేశ్వర కాలనీలోని మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణి లోకమాత గాయత్రీ మాత ఆలయంలో తృతీయ వార్షికోత్సవం, దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు అమ్మవారికి 108 కుండలతో అష్టోత్తర శతకలశాభిషేకం, మహిళల ఆధ్వర్యంలో సహస్రనామ అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# చీర్యాలలో ఘనంగా దేవి నవరాత్రులు ప్రారంభం

### ఆదిలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.. అఖండ జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలకు శ్రీకారం



**కీసర, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** చీర్యాలలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో దేవి (దసరా) నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొలిరోజు పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మొదట వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అఖండ జ్యోతిని ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం పాలికలు, మట్టి పాత్రల్లో నవధాన్యాలను నాటి నవధాన్యాల పూజ నిర్వహించారు. ఆ తర్వాత కలశస్థాపన చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రక్తం దారపోసి ప్రాణం పోసే వైద్యుడు డాక్టర్ సంపత్ కుమార్

- **పిలిస్తే పలికే ప్రాణదాత**
- **తాండూరు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం**
- **రాజకీయాల్లో సేవా తత్వానికి బ్రాండ్ అంబాసిడర్**
- **బీవీజీ ఫౌండేషన్‌తో తాండూరులో మానవతా జ్యోతి**



**తాండూరు ఆక్టోబర్ 11(జనంసాక్షి) :** రాజకీయం అంటే పదవులు, హోదాలు, ఆర్భాటం అనుకునే ఈ రోజుల్లో రాజకీయానికి మానవత్వాన్ని జోడించి, సేవకే అంకితమైన ఓ వ్యక్తి గురించి తెలిస్తే ప్రతి ఒక్కరూ శభాష్ అనాల్సిందే. ఆయనే బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్. తాండూరు గడ్డపై సేవా రాజకీయాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు.



**అర్ధరాత్రి పిలిచినా రక్తదానం**

ఆసుపత్రిలో రోగి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు, రక్తం కావాలి అనే ఒక్క ఫోన్ కాల్ చాలు. డాక్టర్ సంపత్ కుమార్ తన బీవీజీ ఫౌండేషన్ యువ సైన్యంతో వెంటనే స్పందిస్తారు. ఇప్పటివరకు వందలాది మందికి అత్యవసర రక్తదానం చేసి ప్రాణాలు నిలబెట్టారు. ఆయన దగ్గర కులం, మతం, పార్టీ అనే తేడా లేదు... అవసరమే ఆయనకు ముఖ్యం.



**సహాయం కోసం వస్తే చేయూత**

ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు, తన వంతు సహాయం చేయడంలో ముందుంటారు. పేద విద్యార్థుల చదువులకు, నిరుపేదల వైద్య ఖర్చులకు, వితంతువులకు ఆర్థిక చేయూతనిస్తూ అండగా నిలుస్తున్నారు.

**మృతుల కుటుంబాలకు అండ**

అనుకోకుండా కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాలకు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సహాయం అందించి, వారికి ధైర్యం చెబుతున్నారు. ఆ కుటుంబాల్లో ఆయన ఒక కుటుంబ సభ్యుడిగా మారిపోయారు.

**రోగుల పట్ల దైవంతో సమానం**

వృత్తిరీత్యా వైద్యుడిగా రోగుల పట్ల దైవంతో సమానంగా వ్యవహరిస్తారు. తన ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు తక్కువ ఖర్చుతో, కొన్నిసార్లు ఉచితంగా వైద్యం అందిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారు.

**రాజకీయ రంగంలో కీలకం**

సేవతోనే రాజకీయంగా ఎదిగిన డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు రాజకీయ రంగంలో కీలకంగా మారారు. యువతలో ఆయనకున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. బీవీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలే ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయి.

నిజమైన నాయకుడు అంటే ఎన్నికలప్పుడే కాదు, ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిచేవాడేనని డాక్టర్ సంపత్ కుమార్ నిరూపిస్తున్నారు.

## తిమ్మాయిపల్లిలో ఘనంగా దుర్గా మాత ప్రతిష్ఠాపన

### దుర్గామాత విగ్రహ దాత కె. రాజిరెడ్డి....



**దోమ, అక్టోబర్ 11 జనంసాక్షి :** జగజ్జనని ఆశీస్సులు అందరికి కలగాలనీ కోరుకున్నట్లు దోమ మండల మాజీ సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి తెలిపారు. దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దోమ మండలం తిమ్మాయిపల్లిలో లో జరిగిన ప్రతిష్టాపన పూజా కార్యక్రమల్లో సర్పంచ్ రమేష్ తో పాటు నిర్వాహకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవి నవ రాత్రుల ఉత్సవాలు భక్తి శ్రద్దలతో చేయాలనీ నిర్వాహకులను కోరారు. ఈ సందర్బంగా విగ్రహ ధాత దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి నీ శాలువాతో నిర్వాహకులు సన్మాంచారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.